పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

సోమవారం MONDAY 21.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 296 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

సోమవారం, సూర్యోదయం: 5-56, సూర్యాస్తమయం: 6-34. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి సాయంత్రం 6-59 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ పగలు 12-37 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-37 నుంచి సాయంత్రం 6-14 వరకు. రాహుకాలం: ఉదయం 7-31 నుంచి ఉదయం 9-05 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-40 నుంచి పగలు 1-30 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: ఉదయం 6-00 నుంచి ఉదయం 7-39 వరకు.






ఉమ్మడి పాలనలో దగాపడిన తెలంగాణ.. పదేండ్ల కేసీఆర్ హయాంలో ధనిక రాష్ట్రంగా విరాజిల్లింది. ఆర్థిక, సామాజిక, సంక్షేమ రంగాల్లో కొత్త శిఖరాలను అధిరోహించింది. అయితే, ఏదో శాపం తగిలినట్టు కేవలం 16 నెలల్లోనే మారిన ప్రభుత్వ తీరుతో సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులూ తలకిందులయ్యాయి.

జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో జీఎస్టీ వసూళ్లలో దేశానికే తలమానికంగా నిలిచిన ఒకప్పటి తెలంగాణ ఇప్పుడు వెలవెలబోతున్నది. చేతిలో పైసల్లేక ప్రజల కొనుగోలు శక్తి అధఃపాతాళానికి పడిపోయింది.

మొత్తంగా రాష్ట్ర ఆర్థికరంగం అతలాకుతలమయ్యింది. అందుకే, తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో పోల్చితే గత కేసీఆర్ పాలనే బాగున్నదని ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' గణాంకాలతో సహా తేల్చిచెప్పింది.



# కేసీఆర్ పాలనే బెస్ట్!

దశాబ్దంలో మారిన గ్రామాల రూపురేఖలు

- పదేండ్లపాటు పరుగులు పెట్టిన రాష్ట్ర ఆర్థిక రంగం
- జీఎస్డీపీ, తలసరి, జీఎస్టీ వసూళ్లలో గణనీయ వృద్ధి
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆర్థికం ఆగమాగం
- 16 నెలల కాలంలో తగ్గిన ప్రజల కొనుగోలు శక్తి
- రవాణా శాఖ ఆదాయం పడిపోవడమే నిదర్శనం

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో పోల్చితే గత కేసీఆర్ పాలనే బాగున్నదని ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' పేర్కొంది. కేసీఆర్ పాలనలో గ్రామాల రూపురేఖలే మారిపోయాయని తెలిపింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లపాటు తెలంగాణ ఆర్థికరంగం పరుగులు పెట్టిందని గణాంకాలు సహా గ్రోక్ వివరించింది. కానీ, కాంగ్రెస్ 16 నెలల పాలనలోనే ఆదాయపరంగా రాష్ట్రం వెనుకబడిపోయిందని స్పష్టం చేసింది. ప్రభుత్వ విధానాల ఫలితంగా ప్రజల ఆదాయం తగ్గిందని.. దీంతో కొనుగోలు శక్తి 2వ పేజీలో






## రజతోత్సవ సభకు జోరుగా ఏర్పాట్లు

- ముస్తాబవుతున్న ఎల్కతుర్తి ప్రాంగణం
- అన్ని రూట్లలో పార్కింగ్ పనులు పూర్తి
- రేపు మహాసభ ప్రాంగణానికి కేటీఆర్
- 400 మంది కూర్చునేలా 120 ఫీట్ల పొడవు 80 మీటర్ల వెడల్పుతో వేదిక

వరంగల్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పనులు జోరుగా సాగుతున్నాయి. మహాసభ వేదిక నిర్మాణం పూర్తయ్యింది. వేదికను మూడు వైపులా మూసి ఉంచేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. 120 ఫీట్ల పొడవు, 80 మీటర్ల వెడల్పుతో పకడ్బందీగా వేదికను సిద్ధం చేశారు. 400 మంది కూర్చునే విధంగా నిర్మించారు. బీఆర్ఎస్ 25 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో 5వ పేజీలో

# 500 రోజులైనా.. హామీల అమలేది?

"కాంగ్రెస్ గుండెలదిరేలా ఇంటి పండుగకు దండు కదలాలె"

## డిక్లరేషన్లు, గ్యారెంటీల పేరిట మోసం.. ఓటేసిన ప్రజలకు కాంగ్రెస్ ధోకా: కేటీఆర్

- పెద్దోళ్ల ఆస్తులను కాపాడేందుకే హైడ్రా
- డబ్బులు లూటీ చేసేందుకే మూసీ ప్రాజెక్టు
- కొత్త రేషన్‌కార్డు రాలే..ఒక్క ఇల్లు కట్టలే
- నాడు అవార్డులు..నేడు అవమానాలు
- ప్రజలు మళ్లీ కేసీఆర్‌నే కోరుకుంటున్నరు
- కేసీఆర్ ఆనవాళ్లు చెరపడం అసాధ్యం
- గులాబీ జెండానే తెలంగాణకు అండ
- రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయం
- బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం తథ్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు




తెలంగాణభవన్‌లో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మాజీమంత్రి సబిత, కార్తీక్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తేతెలంగాణ): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 500 రోజులైనా 420 హామీలు అమలు చేయలేదని, నమ్మి ఓటేసి అధికారమిచ్చిన ప్రజలను అరిగోసపెడుతున్నదని, ఇటు హైడ్రా కూల్చివేతలు, అటు మూసీ ముసుగులో అరాచకాలకు తెరలేపి అన్ని రంగాలను కుదేలు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి గద్దెనెక్కినప్పటి నుంచి అన్నీ నెగెటివ్‌గా ఆలోచిస్తూ, పిచ్చి పనులు చేస్తూ కేసీఆర్ ఆనవాళ్లను చెరిపివేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్మాసిటీ రద్దు పేరిట నాటకాలాడుతూ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, స్కిల్‌సిటీ ముసుగులో భూ దోపిడీకి తెరలేపారని విమర్శించారు. కేవలం 5వ పేజీలో

### ఫిబ్రవరిలో 31 రాదు.. రుణమాఫీ కాదు!

రైతుబంధు ఇవ్వాలని, రుణమాఫీ చేయాలని రైతులు ధర్నాలు చేస్తున్నా రేవంత్‌రెడ్డి చెవికెక్కడంలేదు. నవాబ్‌పేటలో ధర్నా చేస్తున్న సామాన్య రైతు దగ్గరికి మా సబితమ్మ వెళ్లి అడిగితే, రేవంత్‌రెడ్డి తప్పక రుణమాఫీ చేస్తడమ్మా అన్నడు. ఎన్నడు? అని ప్రశ్నిస్తే ఫిబ్రవరి 31న అన్నడు. అంటే ఆయన చెప్పినట్టు ఫిబ్రవరిలో 31వ తేదీ రాదు..రుణమాఫీ అమలుకాదు. అంటే సామాన్య రైతులకు కూడా ఇది వట్టి దగాకోరు ప్రభుత్వమనే విషయం అర్థమైంది. - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# ఊరూ పేరూ లేని కంపెనీతో.. ₹5,000 కోట్ల ఎంవోయూ!




## దావోస్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మొన్న స్వచ్ఛ్ బయో!.. నిన్న గోడి ఇండియా!.. నేడు ఊరూపేరూ లేని ఉర్సా!

ఇలా దావోస్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల బండారం బద్దలవుతున్నది. పెట్టుబడుల పేరిట కాంగ్రెస్ సర్కార్ బోగస్ ఒప్పందాలు చేసుకున్నదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో.. వాటికి బలం చేకూర్చేలా మరో అనుమానాస్పద కంపెనీ వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. గత జనవరిలో జరిగిన ప్రపంచ వాణిజ్య సదస్సు సందర్భంగా ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్న 'ఉర్సా క్లస్టర్స్' ఉత్త బోగస్ కంపెనీ అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- మూణ్నెళ్ల వయసున్న కంపెనీ పెట్టుబడుల దోబూచులాట
- రూ.10 కోట్ల షేర్ క్యాపిటల్.. 5 వేల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్
- సొంత ఆఫీసూ లేదు.. ఇద్దరు తెలుగు వ్యక్తులే డైరెక్టర్లు
- చంద్రబాబు సర్కారుతోనూ ఉర్సా క్లస్టర్స్ ఎంవోయూ
- ఏపీలో రూ.5,800 కోట్ల పెట్టుబడి పెడ్తదంటూ ఊదర
- విశాఖలో ఏకంగా 59 ఎకరాలు కేటాయించిన సర్కార్

ఉనికే లేని కంపెనీతో 2 రాష్ట్రాల అగ్రిమెంట్ మతలబు?

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందానికి మూడు నెలల ముందే సదరు ఉర్సా కంపెనీ పురుడు పోసుకోవడం, అమెరికాలో రిజిస్టర్ అయిన ఆ సంస్థలో ఇద్దరు తెలుగు వ్యక్తులే డైరెక్టర్లుగా ఉండటం, అటు ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం.. ఇటు తెలంగాణలోని రేవంత్ సర్కార్ రెండూ ఊరూపేరూ లేని ఉర్సా కంపెనీతో రూ.వేలకోట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం సందేహాలకు తావిస్తున్నది. కేవలం రూ.10 కోట్ల షేర్ క్యాపిటల్ ఉన్న కంపెనీ.. 2వ పేజీలో



ఉర్సా క్లస్టర్స్ లిమిటెడ్ కంపెనీ పేరుతో అమెరికాలో రిజిస్టరైన అడ్రస్‌లో ఉన్న ఇల్లు

ఆర్టీసీ అపాయింటెడ్ డే అమలెప్పుడు?

కార్మికులను నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ 7


సర్కారు మొండి వైఖరిపై కార్మిక సంఘాల ఆగ్రహం

తెలంగాణ సంస్థలకు ఏపీ చైర్మన్లు!

పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ చైర్మన్ స్వస్థలం అమలాపురం

పీసీబీ అప్పిలేట్ అథారిటీ చైర్మన్‌ది రామచంద్రపురం 12

బాబు కనుసన్నల్లోనే జాబులు!




# కొన్నది 5 లక్షల టన్నులే!

## నెల దాటినా ముందుకు సాగని వడ్ల కొనుగోళ్లు




- ఇప్పటికీ సెంటర్లకు పరికరాలే ఇవ్వలే!
- ఇలాగైతే ధాన్యం కొనుగోళ్లు సాగేదెట్లా?
- 2 రోజుల క్రితమే గన్నీ సంచులకు టెండర్లు
- కాంటాలు, వేయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్ల కొనుగోళ్లకు ఇంకా టెండర్లే పిలువలేదు
- ఆగ్రోస్‌లో గూడుపుఠానితోనే జాప్యం?
- ధాన్యం కొనుగోళ్లపై పట్టింపు లేని ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి నెలరోజులైనా ఇప్పటి వరకు కొనుగోలు చేసింది 5.77లక్షల టన్నులే. ఇప్పటికీ కనీసం పరికరాలను కూడా కేంద్రాలకు సరఫరా చేయలేదు. ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ మిషన్లు, తేమ మిషన్లు, టార్పాలిన్లు.. ఇలా వేటినీ ఇవ్వలేదు. పాత పరికరాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. వాటినే కొనుగోలు కేంద్రాలకు అందజేస్తున్నారు. గోనె సంచుల కొనుగోళ్ల కోసం పౌర సరఫరాల సంస్థ రెండు రోజుల క్రితం టెంటర్లు పిలవగా, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, తేమ మిషన్లు, కాలిపర్స్ సరఫరా కోసం ఇప్పటివరకూ టెండర్లు పిలవలేదు. ఆగ్రోస్, హాకా సంస్థలకు ఆయా పరికరాల సరఫరా బాధ్యతను అప్పగించారు. కానీ, ఇప్పటివరకు ఈ ప్రక్రియ టెండర్ వరకు కూడా వెళ్లలేదు. దీని వెనుక ఆగ్రోస్‌లో ఏదో గూడుపుటాని నడుస్తున్నట్టు తెలిసింది. ఇతర ప్రైవేటు సంస్థలకు టెండర్లు అప్పగించడానికి బదులుగా 2వ పేజీలో

## మరో రైతు ఆత్మహత్య

- దిగుబడి రాక.. అప్పుల భారంతో మనస్తాపం
- మంచిర్యాల జిల్లా పౌనూరులో విషాదం 8







# ఇదేమన్నా రాచరికమా?

"అమెరికాలో ఎప్పుడూ రాజులు లేరు"

- ట్రంప్‌కు వ్యతిరేకంగా మళ్లీ నిరసనలు
- '50501' పేరిట దేశవ్యాప్తంగా ఆందోళనలు
- అధ్యక్షుడు ట్రంప్ గద్దె దిగాలని డిమాండ్
- ఎలాంటి భయం లేదు.. వలసదారులకు స్వాగతం అంటూ పెద్దఎత్తున నినాదాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, విధానాలపై అమెరికన్లలో రోజురోజుకూ ఆగ్రహం పెరిగిపోతున్నది. దేశానికి రాజులు లేరని.. నిరంకుశత్వాన్ని సహించబోమని దేశ వ్యాప్తంగా శనివారం ప్రజలు '50501' పేరిట భారీ నిరసన ప్రదర్శలు నిర్వహించారు. వలసదారులకు స్వాగతం పలుకుతామని నినదించారు. ట్రంప్ పాలనలో సొంత పౌరులే బాధితులుగా మారారని.. ఆయనను అభిశంసించాలని వారు డిమాండ్ చేశారు. 11

## ట్రంప్ ప్రభుత్వంపై భారత్, చైనా విద్యార్థుల దావా 11

- ఎఫ్-1 వీసాల రద్దుపై న్యాయ పోరాటం
- నిర్బంధం, వెళ్లగొట్టడం ఆపాలని విన్నపం



# రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎప్పుడిస్తరు?

- పెన్షనర్ల సమస్యలు సర్కార్‌కు పట్టవా?
- ఐదు డీఏలు బాకీపడిన ప్రభుత్వం
- ఏప్రిల్ 1న ఇస్తామన్న రూ.500 కోట్లు.. 20వ తేదీ దాటినా ఎందుకు ఇవ్వలేదు?
- మా డబ్బులు మాకివ్వని దౌర్భాగ్యమేంది?
- ప్రభుత్వంపై పెన్షనర్స్ జేఏసీ ఆగ్రహం
- స్థానిక ఎన్నికల్లో తడాఖా చూపుతాం 12
- మే 8 నుంచి కార్యాచరణ: జేఏసీ

# కాంట్రాక్ట్ టీచర్లకు వేతనాల్లేవ్!

- 2008-డీఎస్సీ టీచర్లకు వింత పరిస్థితి 9
- రెండు నెలల జీతాలు ఇవ్వని విద్యాశాఖ
- 23తో ముగియనున్న కాంట్రాక్ట్ గడువు